క్లుప్తంగా

నియామకం



ముప్పారపు ఎర్రయ్య | గొల్లపల్లి అచ్చయ్య

దుగ్గొండి : మండలంలోని ముద్దునూరు, మల్లంపల్లి రెవెన్యూ గ్రామాలకు రైతుబంధు కోఆర్డినేటర్‌లను నియమించినట్లు మండల కోఆర్డినేటర్ తోకల నర్సింహారెడ్డి బుధవారం తెలిపారు. మల్లంపల్లి రెవెన్యూ గ్రామానికి ముప్పారపు ఎర్రయ్య, ముద్దునూరు గ్రామానికి గొల్లపల్లి అచ్చయ్యను ఎంపిక చేశామన్నారు. సుకినె రాజేశ్వర్‌రావు, గుండెకారి రవీందర్, కామిశెట్టి ప్రశాంత్, లాండె రమేష్, తిమ్మాపురం శ్రీనువాస్, బొమ్మినేని బుచ్చిరెడ్డి, లాండె శ్రీనివాస్, కూస రమేష్, ఇటికాల నగేష్, విజేందర్, పోశాలు, చిరంజీవి, రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

గీసుకొండ : మండలంలోని ఊకల్‌హవేలి కాంగ్రెస్ గ్రామ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నకినబోయిన నాగరాజు, ఉపాధ్యక్షుడిగా తియ్యారపు కార్తీక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చిన్నపెల్లి సదానందం, ప్రధాన కార్యదర్శులుగా దక్క చింటు, దేవులపల్లి నర్సింహరాములు, కోశాధికారిగా అఖిల్, రైతు కిసాన్‌సెల్ అధ్యక్షుడిగా దోలె రాజేందర్ ఎన్నికైనట్లు పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపెల్లి శ్రీనివాస్ తెలిపారు.

బొడ్రాయి గద్దె నిర్మించాలి



వర్ధన్నపేట : మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని ఇల్లంద నడిబొడ్డున ఉన్న గ్రామ దేవత (బొడ్రాయి) వర్షపు నీటికి మునిగి పోయి బురదలో ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. బొడ్రాయి మురుగు నీటిలో మునిగిన ఎవరు పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా నాయకులు, ప్రజాప్రతినిధులు స్పందించి బొడ్రాయికి గద్దె నిర్మించాలని డిమాండ్ చేశారు.

జీపీ నిర్మాణానికి భూ దానం



పర్వతగిరి : మండలంలోని ఏబీతండా గ్రామ పంచాయతీ నిర్మాణానికి చాప్లతండా వద్ద హర్యావత్ రాంధన్ భూదానం చేశారు. ఈ సందర్భంగా బుధవారం గ్రామస్తుల సమక్షంలో భూమికి సంబంధించిన పత్రాన్ని అందజేశారు. సర్పంచ్ ప్రమీలగోపి, ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బియ్యం, నగదు అందజేత



వర్ధన్నపేట : మండలంలోని ఇల్లందలో సోమవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి ముంపునకు గురైన బాధిత కుటుంబాలకు వాక్(వీపీకే) ఫౌండేషన్ కార్యదర్శి, బీజేపీ వరంగల్ తూర్పు నియోజకవర్గ నాయకుడు వన్నాల వెంకటరమణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం ఒక్కో కుటుంబానికి 10 కేజీల బియ్యం, నగదును అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రెండు లక్షల ఇళ్లు మంజూరు చేయగా ఒక్క గ్రామంలో కూడా ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. కేంద్రం ఇచ్చిన నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు రాయపురం కుమారస్వామి, నాంపెల్లి యాకయ్య, వన్నాల వెంకన్న, తాళ్లపెల్లి కృష్ణమూర్తి, కారింగుల శ్రీనివాస్, ఎలిషాల రాకేష్, హరీష్, మహంత్, దూడయ్య ఉన్నారు.

గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



పర్వతగిరి : మండలంలోని ముంజాల కుంటతండాలో గుడుంబా తరలిస్తున్న వ్యక్తిని వర్ధన్నపేట ఎక్సైజ్ పోలీసులు బుధవారం అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ ఎం.స్వరూప తెలిపిన వివరాల ప్రకారం.. వర్ధన్నపేట ఎక్సైజ్ పరిధిలోని పర్వతగిరి మండలం ముంజాలకుంటతండాకు చెందిన మాలోత్ రవి అక్కడి గుట్టల్లో గుడుంబా తయారుచేసి బైకుపై తరలిస్తున్నాడు. ఈ క్రమంలో రూట్ వాచ్‌లో భాగంగా ఎక్సైజ్ పోలీసులు అతడిని వెంబడించి అదుపులోకి తీసుకుని గుడుంబా రవాణాకు ఉపయోగించిన బైక్, రెండు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని రవిపై కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ తనిఖీల్లో ప్రతిభ చూపిన హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, కానిస్టేబుళ్లు పి.రమేష్‌బాబు, ఎం.రాజయ్య, అనిల్‌ను అభినందించారు.


నర్సంపేట: 17వ వార్డులో రోడ్డుపై నిలిచిన నీరు


సంగెం: పల్లారుగూడలో ఇళ్లలోకి వచ్చిన వరద నీరు


చెరువును తలపిస్తున్న చెన్నారావుపేట హైస్కూల్ ప్రాంగణం

జలమయం

జిల్లా వ్యాప్తంగా నాలుగు రోజులుగా ఎడ తెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం ఉదయం నుంచే జడి వాన మొదలవడంతో రహదారులన్ని జలమయం అయ్యాయి. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగడంతో పాటు పలు చోట్ల రోడ్లు తెగిపోయాయి. చెరువులు, కుంటలు అలుగు పోస్తున్నాయి. నర్సంపేట పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలలోని ఇళ్లలోకి నీరు చేరింది. ఆయా మండలాల్లోని పలు గ్రామాల్లో పెంకుటిల్లు వర్షాలకు నాని కూలిపోయాయి. పంట పొలాల్లో వరద నీరు చేరడంతో చెరువును తలపిస్తున్నాయి.

– సాక్షి నెట్‌వర్క్


చెన్నారావుపేట శివారులో లోలెవల్ కాజ్‌వేపై ప్రవహిస్తున్న వరద నీరు


చెన్నారావుపేట: ఇంట్లో నీటిని ఎత్తిపోస్తున్న మహిళ


సంగెం: మొండ్రాయిలో కూలిన ఇంటి వద్ద వీరేశం


నల్లబెల్లి: మద్దెల వాగువద్ద రెవెన్యూ, పోలీస్ అధికారులు


రాయపర్తి: కొండాపురంలో కూలిన ఇల్లు


సంగెం: కుంగిన చెరువు కట్ట


దుగ్గొండి: వీధిలో నిలిచిన వరద నీరు


పర్వతగిరి: కల్లెడలో నీటి మునిగిన పొలాలు

పరామర్శ


పరామర్శిస్తున్న మంత్రి దయాకర్‌రావు

రాయపర్తి : మండలంలోని మైలారంలో ఇటీవల మృతిచెందిన వెంకటాచారి, లింగాల ఉప్పలమ్మ కుటుంబ సభ్యులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. బుధవారం గ్రామంలో తిరిగి అనారోగ్యంతో బాధపడుతున్న బొమ్మినేని సత్తిరెడ్డి, బోయిని చిన్నకుమార్ తల్లి యాకమ్మ వారి కుటుంబాలను పరామర్శించారు. ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి, పూస మధు, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, గబ్బెట బాబు, అశ్రఫ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

మోదీ రాజీనామా చేయాలి


మాట్లాడుతున్న కొండేటి శ్రీనివాస్

వర్ధన్నపేట : మణిపూర్ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ అంబేడ్కర్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర శ్రవణ్‌కుమార్ అన్నారు. బుధవారం వర్ధన్నపేట పట్టణంలో వారు మాట్లాడారు. మహిళలపై దాడులు చేస్తున్న వారిని ఉరి తీయాలని డిమాండ్ చేశారు. వన్ ఇండియా, వన్ నేషన్ అని చెప్పుకుంటున్న ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా మణిపూర్ ఘటనకు బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలన్నారు. సమావేశంలో ఆవుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలి


సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రజని

నర్సంపేట : నర్సంపేట పట్టణాభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్ అన్నారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో బుధవారం కౌన్సిలర్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 24వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైయినేజీ, కల్వర్టులు, ఇతర అభివృద్ధి పనుల కోసం రూ.419.12లక్షలు, 14వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై చర్చించారు. 2023–24 సంవత్సరం వాహనం తీసుకోవడం, మినీ స్టేడియంలో టాయిలెట్స్ నిర్మాణం, వాకింగ్ ట్రాక్ కోసం రూ.40లక్షలు, పారిశుద్ధ్య విభాగానికి రూ.86.5లక్షలు, ఇంజనీరింగ్ విభాగానికి రూ.89లక్షలు, డిగ్రీ కళాశాలలో గ్రావెల్ ఫిల్లింగ్ కోసం రూ.4.90లక్షలు, హరితహారం కోసం అన్ని పనులకు గాను రూ.29.74లక్షలతో పాటు ఇతర అభివృద్ధి పనులకు నిధుల వినియోగానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో నర్సంపేటను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో కమిషనర్ వెంకటస్వామి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

ఇంట్లోకి చేరిన వర్షపు నీరు


నీరు చేరడంతో ఇబ్బంది పడుతున్న వృద్ధుడు

చెన్నారావుపేట: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాపయ్యపేట గ్రామానికి చెందిన రాదారపు వీరస్వామి అనే వృద్ధుడి ఇల్లు బుధవారం నీటితో నిండిపోయింది. ఇంటిలోని వస్తువులు తడిసి ముద్దయ్యాయి. దీంతో వృద్ధ దంపతుల పరిస్థితి దయనీయంగా మారింది. కాగా, సిమెంట్‌తో అడ్డ కట్ట వేయడంతో వర్షపు నీరు బయటకు వెళ్లడం లేదని వారు రోదిస్తూ తెలిపారు. అధికారులు, పాలకులు తమను ఆదుకోవాలని వారు కోరారు.

స్థలాలకు రక్షణ కల్పించాలని ఆందోళన


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న లబ్ధిదారులు

వర్ధన్నపేట: తమ పేర ఇళ్ల పట్టాలున్నా కొత్తగా వేరే వారిని ఎలా ఎంపిక చేస్తారని చెన్నారం గ్రామ ఇళ్ల లబ్ధిదారులు బుధవారం వర్ధన్నపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. మండలంలోని చెన్నారంలో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించారని వాటికి సంబంధించిన పట్టాలు సైతం అప్పటి ప్రభుత్వం తమకు అందించారని సుమారు 200 మంది తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వంలో కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి తమ ఇళ్ల స్థలాలను వారి వారి అనుచరులకు కేటాయిస్తూ అన్యాయం చేస్తున్నారని వాపోయారు. పట్టాలు చూపుతూ తహసీల్దార్ రవిచంద్రారెడ్డితో వాగ్వివాదానికి దిగారు. తమకు కేటాయించిన స్థలాలకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఇందుకు తహసీల్దార్ మాట్లాడుతూ అర్హులైన వారిని గుర్తించి మాత్రమే ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని ఎవరు ఆందోళన చెందవద్దన్నారు.

వరద ప్రవాహాలను దాటొద్దు


సంగెం: జాగ్రత్తలు చెబుతున్న ఎస్సై భరత్



పర్వతగిరి: ఎస్సైని సన్మానిస్తున్న నాయకులు

పర్వతగిరి : మండల ప్రజలు, బయట నుంచి వచ్చే వ్యక్తులు ఎవరూ కూడా వరద ప్రవాహాలను దాటొద్దని ఎస్సై వీరభద్రరావు సూచించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల మండలంలోని కొన్ని ప్రాంతాలలో రోడ్లు దాటేందుకు వీలు లేకుండా ఉందన్నారు.

ఎస్సైని కలిసిన బీజేపీ నాయకులు

పర్వతగిరి మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వీరభద్రరావును బీజేపీ మండల ఉపాధ్యక్షుడు వడ్లకొండ నవీన్‌గౌడ్, బండి సతీష్‌గౌడ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై భరత్

సంగెం : భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై భరత్ అన్నారు. బుధవారం మండలంలోని ఎల్గూర్‌రంగంపేట చెరువు మత్తడిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని ప్రజలు తిలకించేందుకు, చేపలు పట్టేందుకు వచ్చిన వారు జాగ్రత్తగా ఉండాలన్నారు.మత్తడి ఉధృతి ఎక్కువగా ఉన్నందున ప్రజలు మత్తడి వైపు వెళ్లొద్దన్నారు. వరదలు పొంగుతున్న దారులను ముళ్లకంచె వేసి మూసి వేయాలని ప్రజాప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతుల ప్రభాకర్, పెద్దగోని లక్ష్మీనారాయణ, బందెల రమేష్‌బాబు, గడ్డం రవి, పంచాయతీ కార్యదర్శులు కళ్యాణి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ పట్టా రద్దు చేయాలి

నల్లబెల్లి : మేడపల్లి అనుములవారి కుంట చెరువు శిఖం భూమిలో అనుముల జయేందర్ రెడ్డి అక్రమంగా పొందిన పట్టా రద్దు చేయాలని మేడపల్లి రైతు బంధు కోఆర్డినేటర్ అనుముల రఘుపతి రెడ్డి అన్నారు. ఈ మేరకు తహసీల్దార్ మంజులకు బుధవారం ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రఘుపతి మాట్లాడుతూ అనుముల జయేందర్ రెడ్డి అక్రమంగా పట్టా పాస్ పుస్తకం పొంది అనుముల వారి కుంట చెరువు శిఖం భూమిని కబ్జా చేస్తున్నాడని ఆరోపించారు. కాగా విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు.

కేసీఆర్ రాజకీయ ఎత్తుగడలను తిప్పికొట్టాలి

నర్సంపేట : నిజమైన ఉద్యమకారులను విస్మరించి కులాల మధ్య ఘర్షణ సృష్టిస్తూ పాలన చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ ఎత్తుగడలను తిప్పి కొట్టాలని ఆర్‌పీఐ రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య బుధవారం ప్రకటనలో పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తొమ్మిదేళ్ల పాలనలో పేదల నిర్మూలన గుర్తు రాలేదు.. కానీ ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్నందున పరోక్షంగా ఓట్లను కొనుగోలు చేస్తున్నారని తెలియజేశారు. కేసీఆర్ చేస్తున్న బూటకపు వాగ్దానాలపై కేంద్ర ఎన్నికల సంఘం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి


సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

నల్లబెల్లి : మణిపూర్‌లో అల్లర్లు సృష్టించిన నిందితులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మణిపూర్ అల్లర్లను ప్రధాని పట్టించుకోవడంలేదని ఆరోపించారు. మణిపూర్‌లో అల్లర్లు జరుగుతుంటే మోదీ విదేశీ పర్యటనలు చేస్తు అవకాశవాద రాజకీయాలతో దేశం పరువు తీస్తున్నారని మండిపడ్డారు. దేశంలో మహిళలకు రక్షణ, భద్రత లేదని ఆరోపించారు. జిల్లా కార్యదర్శి మాలోత్ రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్, ఇస్తారి శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, నాయకులు బావుసింగ్, మామిండ్ల రాజిరెడ్డి, చిట్యాల ఉపేందర్ రెడ్డి, నల్లగొండ సుధాకర్, ఎరుకొండ రవిందర్, బేతి భరత్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


నెక్కొండ: పారిశుధ్య పనులను అడ్డుకుంటున్న జీపీ కార్మికులు


నర్సంపేట రూరల్: ఒంటి కాలిపై నిల్చొని నిరసన


సంగెం: వర్షంలో నిరసన చేస్తున్న కార్మికులు


ఖానాపురం: సమ్మెలో పాల్గొన్న జీపీ కార్మికులు

నర్సంపేట రూరల్ : జీపీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని జీపీ కార్మికుల జేఏసీ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల మహేందర్ అన్నారు. ఈసందర్భంగా ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. నాయకులు జన్ను శ్రీనివాస్, రాజేశ్వర్, కృష్ణ, శ్రీనివాస్, వీరన్న, రమేష్, యాకుబ్, రాజయ్య, మహేందర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీపీ కార్మికులు వర్షంలోనూ బుధవారం సమ్మె చేపట్టారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దూడయ్య, రాజు, రమేష్, పాషా, సురేందర్, సురేష్ ఉన్నారు.

21వ రోజుకు చేరిన సమ్మె

దుగ్గొండి : సమస్యలు పరిష్కరించాలని మండల పరిషత్ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం 21వ రోజుకు చేరుకున్నాయి. గాదం రాజాలు, పొన్నం రమేష్, పుట్టపాక రాజేందర్, ముస్కు రాజు, గంగాడి అశోక్‌రెడ్డి, శ్రీరామోజు భిక్షపతి, భగవాన్‌రెడ్డి, యాకయ్య, స్వామి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె

సంగెం : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కారోబార్, సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి పర్మనెంట్ చేసి సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగిస్తామని జేఏసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నారు. జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 21వ రోజు చేరుకుంది. జేఏసీ నాయకులు పోశాల రమేష్, గుగులోత్ సుమన్, బక్కం రాజు, హంస చలపతి, వల్లెం సుదన్‌రెడ్డి, ఎరుకల రాంచందర్, ఎల్లంద ఏలియా, రామబ్రహ్మం, బోడ రవి, చింతల సమ్మయ్య, మాడిశెట్టి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం : గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె బుధవారం 21వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమ్మెకు ఖానాపురం పంచాయతీ కార్యదర్శి సుప్రజ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ మండల అధ్యక్షుడు యాకయ్య, ఉస్మాన్, కుమారస్వామి, భిక్షపతి, వీరన్న, స్వామి, రాజు, జంపయ్య, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల అడ్డగింత


దుగ్గొండి: మండల పరిషత్ కార్యాలయం ఎదుట..

నెక్కొండ : పంచాయతీ కార్మికుల సమ్మె కారణంగా నెక్కొండలో పారిశుద్ధ్యం లోపించింది. దీంతో ఈఓ సదానందం ప్రైవేటు వ్యక్తులతో బుధవారం హైస్కూల్ సెంటర్లో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నారు. విషయం తెలుసుకున్న జీపీ కార్మికులు పనులను అడ్డుకున్నారు. పోలీసులకు ఈఓ సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలికి చేరుకున్నారు. కార్మికులు సమ్మెలో ఉండడంతో పారిశుద్ధ్యం లోపం కారణంగా ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, పనులను అడ్డుకోవడం సరైనది కాదని పోలీసులు నచ్చజెప్పారు. దీంతో పోలీసులకు కార్మికులకు వాగ్వాదం జరిగింది. అనంతరం కార్మికులు వెళ్లిపోగానే పనులు చేపట్టామని ఈఓ తెలిపారు.

ముంపు కాలనీల్లో అధికారుల పర్యటన



వర్ధన్నపేట : మండలంలోని ఇల్లందలో సోమవారం కురిసిన వర్షాలకు ముంపునకు గురైన కాలనీలను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు బుధవారం సందర్శించి చేపట్టాల్సిన పనులను పరిశీలించారు. ఎస్సీ కాలనీ, కేజీబీవీ సమీపంలోని కాలనీలను సందర్శించి నీటి వరదను మళ్లించేందుకు చేపట్టాల్సిన పనులును అంచనా వేశారు. సందర్శనలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, సర్పంచ్ సాంబయ్య, ఎంపీటీసీ శ్రీనివాస్, కార్యదర్శి రామారావు తదితరులు పాల్గొన్నారు.